తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ గురువారం 02 - 07 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3

# చంద్రబాబు కనుసన్నల్లో పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు నియామకమే అందుకు నిదర్శనం
- ఆంధ్రా వ్యక్తులను ట్రస్ట్ బోర్డులో ఎలా నియమిస్తారు

## బీఆర్ఎస్ మోత్కూరు మండల నాయకులు



ప్రజావారధి/మోత్కూరు

సీఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచి ఏపీ సీఎం చంద్రబాబు కనుసన్నల్లోనే పని చేస్తున్నారని, యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో ఆంధ్రా వ్యక్తులను నియమించడంతో తేటతెల్లమైందని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ మీ అయ్య జాగీరా అని మాట్లాడినా, తెలంగాణ భాష, యాస, అస్తిత్వంపై ఏపీ నాయకులు దాడి చేస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం నోరు మెదపడం లేదన్నారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అన్న వ్యక్తి కుటుంబం నుంచి ఏపీకి చెందిన వారికి యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో ఎలా నియమిస్తారని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ వ్యతిరేక పార్టీలకు, తెలంగాణను అడ్డుకున్న ఆంధ్ర నాయకులకు స్వాగతం పలకడానికి రేవంత్‌రెడ్డికి సిగ్గుండాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే గుట్ట ట్రస్ట్ బోర్డు నియామకం జరిగిందంటేనే ఆ పదవులను సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని కోట్లకు అమ్ముకుని ఉంటాడోనని ఆరోపించారు. పదవీ వ్యామోహంతో మోడీ, చంద్రబాబుతో కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తే సహించేది లేదని, తెలంగాణ ప్రజలు కూడా చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. బీఆర్ఎస్ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు వారి వెంట ఉన్నారు.



## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం గ్రామంలో పుచ్చకాయల స్వాతి, మహేందర్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఎమ్మెల్యే సామేల్ వారికి కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, మార్కెట్ చైర్మన్ నూనెలముంతల విమల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మినర్సింహారెడ్డి, ఎడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో వినియోగదారులను ఇబ్బంది పెట్టొద్దు



ప్రజావారధి/మోత్కూరు

వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో వినియోగ దారులను ఇబ్బందులు పెట్టొద్దని సివిల్ సప్లయ్ డీఎం డి.హరికృష్ణ అన్నారు. మోత్కూరు భారత్ గ్యాస్ గోదాంను బుధవారం ఆయన తనిఖీ చేసి రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ డెలివరీ ద్వారా ప్రతి వినియోగదారుని ఇంటికి సిలిండర్ చేరాలన్నారు. సిలిండర్లను దారి మళ్లించి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు చేసుకున్న బుకింగ్స్ ప్రకారం డోర్ డెలివరీ కాంట్రాక్ట్ సిబ్బంది సిలిండర్లు అందించాలని, డోర్ డెలివరీలో ఇబ్బందులు తలెత్తకుండా తగినన్ని వాహనాల ద్వారా సరఫరా చేయాలన్నారు. సిలిండర్ల బుకింగ్స్, డోర్ డెలివరీపై పలువురు వినియోగదారులను అడిగి తెలుసు కున్నారు. భారత్ గ్యాస్ కార్యాలయం ఇన్‌చార్జి చిప్పలపల్లి యాదగిరి, సిబ్బంది యాకు, రాము, ప్రభాకర్, గణేష్ ఆయన వెంట ఉన్నారు.

## మోత్కూరులో వైభవంగా

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ చామల, ఎమ్మెల్యే సామేల్





ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నాల్గవ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం ఉత్సవాల్లో వేర్వేరుగా పాల్గొనగా వారికి పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంపీ చామల, ఎమ్మెల్యే సామేల్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేయగా పురోహితులు వారికి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి జ్ఞాపికలు అందజేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఆలయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణలతో అగ్ని ప్రతిష్ట, శాంతిపాఠం, ద్వార తోరణపూజలు, మూర్తి కుంభ ఆరాధన, వైనతేయ హోమం, మూలమంత్ర హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత ఎగమాటి అరుణరాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు, గోరుపల్లి సంతోష్‌రెడ్డి, డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, గుండగోని రామచంద్రు, పేలపూడి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, అధ్యక్షుడు ముప్ప వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, దామెర స్వాతి, ప్రధానకార్యదర్శి గుండా మల్లేశం, కోశాధికారి ఎ.వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి తిరుమల్‌రెడ్డి, ఎం.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





- భువనగిరి ఎంపీ చామల, ఎమ్మెల్యే సామేల్
- ఆస్పత్రిని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

## మెరుగైన వైద్యసేవలతో..

# ప్రజల్లో గుర్తింపు పొందాలి

### మోత్కూరులో నూతనంగా పీఎస్ఆర్ ఆస్పత్రి ప్రారంభం

ప్రజావారధి/మోత్కూరు

గ్రామీణ ప్రాంత ప్రజలకు డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి కుమారుడు డాక్టర్ పైళ్ల గోపిరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన పీఎస్ఆర్ ఆస్పత్రిని బుధవారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన ఆస్పత్రి ద్వారా ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని, అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉంటుందన్నారు. నూతనంగా ఆస్పత్రిని ప్రారంభించిన డాక్టర్ గోపిరెడ్డి ప్రైవేట్ ఆస్పత్రి అయినప్పటికీ పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం చేయాలని, పేదవారికి సేవ చేసినప్పుడే సమాజంలో మంచి పేరు వస్తుందని, ఆస్పత్రిని మరింతగా డెవలప్ చేసి ఈ ప్రాంతంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, బీసు శ్రీకాంత్, పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్‌రెడ్డి, గనగాని శైలజనర్సింహ, కుర్మిళ్ల ప్రమీలరాములు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు, జిల్లా నాయకుడు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మందుల సురేష్, ఎరసానిపల్లి సందీప్, అవిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

